

# ఏర్పాట్లు పూర్తి

- నేడే శాసనసభ ఎన్నికలు
- సర్వం సిద్ధం చేసిన అధికారులు
- ఎల్బీనగర్ నియోజకవర్గంలో 5,93,712 మంది ఓటర్లు
- పురుషులు 3,09,557, మహిళలు 2,84, 024, ఇతరులు 131, సర్వీస్ ఓటర్లు 50
- బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్, బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి

ఎన్నికల బరిలో 48 మంది అభ్యర్థులు



సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఈవీఎంలను తరలించే పనులను పరిశీలిస్తున్న ఎల్బీనగర్ రిటర్నింగ్ అధికారి పంకజ, రాచకొండ కమిషనర్ చౌహాన్



సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలిస్తున్న సిబ్బంది

ఎల్బీనగర్, నవంబర్ 29: ఎల్బీనగర్ నియోజకవర్గం శాసన సభ ఎన్నికల కోసం సర్వం సిద్ధమైంది. ఎల్బీనగర్ అసెంబ్లీ స్థానానికి బరిలో ఉన్న 48 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని ఎల్బీనగర్ నియోజకవర్గం ఓటర్లు తేల్చనున్నారు. ఎల్బీనగర్ ఎన్నికల బరిలో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ అభ్యర్థిగా దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా మధుయాష్కీ గౌడ్, బీజేపీ అభ్యర్థిగా సామ రంగారెడ్డితో పాటు మరో 45 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో 5,93,712 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 2,96,017, మహిళలు 2,70,696, ఇతరులు 131, సర్వీస్ ఓటర్లు 50 మంది ఉన్నారు. మొత్తం పీడబ్ల్యూడీ ఎలక్టర్స్ 6064 మందిగా పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేస్తున్న నేపథ్యంలో ఓటర్ల జాబితాను ప్రకటించిన అధికారులు ఎన్నికల కోసం నియోజకవర్గంలో ఏర్పాట్లపై కూడా దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న 11 డివిజన్ల పరిధిలోని 235 ప్రాంతాల్లో 570 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో పరిస్థితులను అధ్యాయనం చేస్తున్నారు. ఓటర్ల కోసం అన్ని సదుపాయాలు కలిగిన భవనాలనే ఎన్నికల పోలింగ్ కేంద్రాలుగా అధికారులు నిర్ణయించి ఏర్పాట్లు చేస్తున్నారు.

### ఎన్నికలకు సర్వం సిద్ధం

ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలతో పాటు అధికారులంతా గురువారం నాటి ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. కేంద్ర, రాష్ట్ర బలగాల భద్రత మధ్య ఎన్నికలను నిర్వహించనున్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 3411 పోలింగ్ కేంద్రాల్లో 9వేల మంది సిబ్బంది, 25 కంపెనీల సీఎఫ్ఈఎఫ్ బలగాలు ఉండబోతున్నాయని పోలీస్ కమిషనర్ చౌహాన్ తెలపారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంను రిటర్నింగ్ అధికారి పంకజతో పాటు రాచకొండ పోలీస్ కమిషనర్ చౌహాన్ పరిశీలించారు. ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాల మద్ద పకడ్బందీగా బందోబస్తును ఏర్పాటు చేశారన్నారు. ఈవీఎంలు, వీవీ ప్యాడ్స్ ఎన్నికల సిబ్బందికి అప్పగించి పోలింగ్ కేంద్రాలకు తరలించారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

*మన్సూరాబాద్, నవంబర్ 29: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కేసులో ఓ వ్యక్తిని ఎల్బీనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి సుమారు రూ.1.50లక్షల విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. మన్సూరాబాద్, వినాయక్‌నగర్ కాలనీలో ఓ వ్యక్తి అక్రమంగా మద్యం నిల్వ ఉంచి విక్రయాలకు పాల్పడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందంది. ఈ మేరకు బుధవారం సాయంత్రం సదరు ఇంటిపై దాడి చేసి ఇంట్లో నిల్వ ఉంచిన అమెరికన్ ప్రైడ్ విస్కీ 750 ఎంఎల్-120 బాటిళ్లు, కింగ్‌ఫిషర్ అల్ట్రా బీఆర్ 650 ఎంఎల్- 12 బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కర్రె సుధాకర్‌ను అరెస్ట్ చేశారు.*


**SREENIVASA PADMAVATHI Co-operative Urban Bank Ltd.,**
20-11-39/G1, Ushodaya Apartments, Saroornagar, Huda Complex Main Road, Hyderabad-500035. Ph: 040-24041633.
Email : sreenivasapadmavathicoopbank@gmail.com
**WANTED**
**MANAGING DIRECTOR / CEO**
**Walk-in Interview on 6-12-2023 @ 3.00 PM**
*Attend interview with original certificates, Resume & Photo*
**Preferable :** Retired Bank Officer Scale IV and V
*Chairman*



**BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION RANGAREDDY DISTRICT AT L B NAGAR, HYDERABAD**
C.C. NO. 359 OF 2023
Between:
Mrs PALOJU KAVITHA. W/o P Shashikanth ...Complainant
And
M/s. M N.R. Infra, a partnership Firm, Rep by it's managing Partners and 10 others ...Opposite Parties
To.
1 Etikala Suguna, W/o. Mr. E.Venkateshwar Reddy, Managing Partner / Partner, M/s. MNR. Infra, R/o. Plot No.20, Road No.4, Shiridi Sai Nagar Colony. Near Sai Baba Temple. Hasthinapuram, Hyderabad-500079. (The Opposite Party No.3)
2. Rajoli Mahaveer S/o. R.Keshwulu, Partner, M/s. MNR Infra, R/o. H.No.7-1-282/1/26, Flat No.G-2, Sai Prashanthi Enclave, Sanjeeva Reddy Nagar, B.K. Guda, Near ESI Dispensary, Hyderabad -500038. (The Opposite Party No.7)
3. Kandagatla Shravan Kumar, S/o. K.Shyam Prakash, Partner, M/s MNR Infra, R/o. H.No.11-18-144, Society Colony, Kashibugga,. (The Opposite Party No.9)
**NOTICE**
Please take notice that, the C.C. No.359 / 2023 on the file of the Hon'ble District Consumer Disputes Redressal Commission, Ranga Reddy stands posted to 07.12.2023 for all of your (Opposite Party No.3, Opposite Party No 7 & Opposite Party No.9) appearance. Therefore, all of you are hereby informed to appear before the Hon'ble District Consumer Disputes Redressal Commission, Ranga Reddy District, in the premises of Ranga Reddy PDJ Court complex, NTR Nagar, L.B. Nagar, Hyderabad on **07.12.2023 at 10.30 a.m.,** failing which, the Hon'ble District Consumer Disputes Redressal Commission, Rangareddy District may proceed to settle the dispute in your absence. //By the orders of the Hon'ble District Consumer Disputes Redressal Commission, Ranga Reddy District]/
Sd/- **K.VISWESWARA RAO,** ADVOCATE
H.No. 2-3-103/1, Adarsh Nagar Colony Road No. 1/C Behind Amaravati Restaurant, Nagole, Hyd-68. Ph.No. 9440455188